# ఆఫీసరు

యజ్ఞా సుబ్రహ్మణ్యము



శిరిపురం పేరుకు తగ్గట్టు ధనవంత మైన ఊరే. పల్లె అనిపించుకోదు, అంతపట్టణం అనిపించుకోదు. ముఖ్యం గా అది వ్యవసాయ ప్రాంతాలకో పెద్ద పట్టణం. పెద్దపట్టణాలు కొంత దూరం గావుండటంవల్ల అదే పెద్దపట్నమైంది. శిరిపురంలో ఆరు ధాన్యపుమిల్లులున్నా యి. వెండి, బంగారుకొట్లు, బట్టల కొట్లు, ఫాన్సీషాపులు, అవసరమయిన సరుకులుదొరికే బజారు ఉన్నది. వర్త కులకు చుట్టుప్రదేశాలబేరాలు దండిగా దొరుకుతాయి.

శిరిపురం ప్రజల ఆర్థికస్థితి, కొను గోలుశక్తి వారి వ్యవసాయంమీద అధా రపడివుంది. గవర్నమెంటువారి సివిల్ సప్లైస్ శాఖ ఈ ప్రదేశాలపై తీవ్రంగా పనిచేయడం జరిగింది. మిల్లర్లను ఆఫీ సర్లు ప్రొక్యూరుమెంటు పేరుతో రైతుల దగ్గర ధాన్యం కొనిపించడం జరుగు తుంది. ఉన్నధాన్యం బయటికిపోక, డబ్బులేక మిల్లర్లు అదనంగా అప్పులు చేసికొనడం, తరువాత తరువాత రైతు లకు పూర్తిగ అరువులు పెట్టడం జరి గింది. మిల్లర్లు ఒకవేపు అప్పులబాధ పడుతూ మరొకవేపు రైతులకూ్కడా చేతిలో డబ్బాడకుండా చేసేరు. మొత్తంగా ఆ ఊళ్ళల్లో ఎవరిదగ్గరా డబ్బు లేకుండాపోయింది. ప్రజలకొను గోలుశక్తి పూర్తిగ తగ్గిపోయింది. బేరా లతో కళకళలాడే శిరిపురం బజారంతా నిర్మానుష్యమయింది. వర్తకులు ఒకరి కొకరు దివాళాతీస్తామనే భయంతో ఎలాగో కొట్లు తెరుస్తున్నారు.

ఆ ప్రాంతానికి వెంకటరావు పెద్ద మిల్లరు. ఆయున సహా విపరీత పరిస్థి తులకు సతమతమౌతున్నాడు. ఒక రోజు అకస్మాత్తుగ ఆయన మిల్లు ముందు ఠీవిగా సూటువేసుకొని ఒక వ్యక్తి బండిలోదిగాడు. ఎఱ్ఱగా, పొడుగ్గా ఆ కళ్ళజోడూ చూస్తే ఆఫీసరులాగే ఉన్నాడు. కాని రావుగారికి ఏ ఆఫీసరో అర్థంకాలేదు. కాని ఆఫీసరే అయివుం డాలి. రావుగారు మెల్లగా "తమరెవ రండీ?" అని ఆయన కుర్చీలో కూర్చు న్నతర్వాత భయంగా అడిగేడు. ఆయన "అయ్యో, రావుగారు నన్ను మరచిపో యేరా? మదరాసు పార్కులో మనం కలుసుకొని మాట్లాడేము కదండి. మీ అడ్రసుకూడ చెప్పేరే" అని ఒక్కసా రిగ రావుగారికి జ్ఞాపకంచేసేడు. రావు గారు అవగాహనచేసుకొని, తన రెండవ మిల్లు వ్యవహారంలో వెళ్ళినప్పుడు పార్కులో కలిసిన అపరిచిత వ్యక్తి ఈయనేనని అనుకున్నాడు. "అయితే అడగడం మరిచేను మీరు ఏ ఆఫీస రండి మద్రాసులో" అని రావుగారు అడిగారు. "నేను మద్రాసు ప్రభుత్వ ఆహారశాఖ శెక్రటరీగా ఉంటున్నాను.

మీరు కలిసి అడ్రసు ఇచ్చిన తరువాత మా ఊరు శలవుమీదవచ్చి, మిమ్మల్ని చూడాలని వచ్చేను" అని అన్నాడు ఆ ఆఫీసరు.

దానితో రావు మిల్లుబాధలుగురించి ఎన్నో ఆయనతో మాట్లాడాలని సంతోషపడ్డాడు.

రావు:—తమరు ఈ పాటి దయ చూపించినందుకు సంతోషం బాబు."

ఆఫీసర్:—"దాని కేముంది, ఏదో స్నేహంమీద ఇలాగు చూచిపోదామని వచ్చేను."

రా:—"సరిగానేండి, ప్రభుత్వానికి ఏమైనా బుర్రుందాండి బాబూ, సరుకు ఖాళీఅయ్యే ఏర్పాటు చేయించకుండానే ప్రాక్యూరుమెంటని పెళ్ళాల పుస్తెలుకూడ అమ్మించి బస్తాలు మిల్లుల్లో మేటేయించేరు. ఒకవేపున వడ్డీలు పెరిగిపోతున్నాయి అప్పులమీద. అరువెట్టిన రైతులు డబ్బుకోసం వేపుకు తింటూన్నారు, చూసేరా బాబూ" అని తమ బాధచెబుతూ బస్తాలమ్మినడబ్బుకోసం కాసుక్కూర్చున్న రైతుల్ని ఆయనకు చూపించేడు.

ఆ:—"మీరు కంగారుపడ నవసరం లేదండి. దానికి సమయమొస్తుంది. ప్రభుత్వం అంతా ఆలోచిస్తున్నది."

రా:—"ఏమి ఆలోచనలండి మా కొంపలు నట్టేట ముంచేరు."

ఆ:—"మీరు చెప్పేనదంతా నిజం. మనకు పట్టి పనికిమాలిన మట్టి బుర్ర మంత్రులు దాపురించేరు. అమిరిన కాగితాలమీద సంతకాలు చేయడం, మీటింగుల్లో అంచనాలు, గొప్పలు చెప్పడంతప్ప వాళ్ళకేం తెలుసునండి, వాళ్ళకు కావలసిన సలహాలన్నీ మేమే చెబుతూండాలి. వాళ్ల పాలసీలు మా సలహాల్ని బట్టేగా మారేవి."

రా:—"అంటే నాకంతా అర్థమైంది. వీళ్ళంతా పట్టి చవట దద్దమ్మలన్న మాట. బాగా తెలిసిందిలెండి."

ఆ:—"మరేమనుకుంటున్నారు. చూసేపనంతా మేమే."

రా:—"మాగురించేదో ప్రయత్నం చేద్దురు. పడిపోయినవాళ్ళం ఏదో నిలబడతాం" అని ప్రాధేయపడి అడిగేడు రావు. ఆఫీసరు మందహాసంచేస్తూ తల పంకించేరు.

ఆఫీసరుగారికి సదుపాయాలన్నీ రావుగారే ఏర్పాటుచేసేరు. ఊళ్ళోవున్న మిల్లర్లను పిలిపించేడు. వాళ్ళందరికీ ఆఫీసరుగారిని పరిచయంచేసేడు. మిల్లర్లు ఒక్కొక్కళ్ళుగా కష్టాలు వెళ్లబుచ్చుకున్నారు. రావు అందరి మిల్లర్లతో మరుచటిరోజు ఆఫీసరుగారిని గౌరవించే సభ ఏర్పాటుచేసి రైతులతోసహా కష్టాలు విన్నవించి అనుకూలమైన ఏర్పాట్లుకోసం అర్థిద్దామని ఆలోచించేడు. ఆఫీసరుగారు మిల్లర్ల కోరిక చిరునవ్వుతో అంగీకరించేరు. చుట్టూవున్న ఊళ్ళల్లో రైతులందరికీ తెలియచేయబడింది. మరుచటిరోజు అంతా కోలాహలంగా ఉంది. పెద్దవిందు జరిగింది. తరువాత సభ. సభలో మిల్లర్లు ఒక్కొక్కరూ వారి బాధలు వివరించుకొని సరుకు విడుదల ఏర్పాట్లు తొందరగా జరిపించవలెనని అభ్యర్థించేరు. మిల్లర్లు తమ బాకీలు రైతుసోదరులకు వెంటనే చెల్లిస్తామని ఆఫీసరు ముందు హామీ ఇచ్చేరు. తరువాత రైతు ప్రముఖులు ధాన్యం ధరలు పెంచాలని మార్చికి పూర్వం అమ్మిన ధాన్యానిక్కూడా బోనసు వర్తింపజేయాలనీ ఆఫీసరుగారిని కోరేరు.

ఆఫీసరుగారు లేచి "ఈ విపరీత పరిస్థితులు నేనూ చూస్తున్నాను. నేను మంత్రిగారికి సలహాలు ఇస్తూనేవున్నా. ఆయన చర్యతీసుకోడానికి సంకోచిస్తూ విలంబన చేస్తున్నాడు. ఒకవైపు రాయలసీమలో గంజికూడ లేక ప్రజలు మాడుతూంటే మరోవైపు తిండిగింజలు క్రిక్కిరిసి చలామణి కాకపోడంతో మిల్లర్లు అప్పులబాధతో క్రుంగడం వింతగానే ఉన్నది. మరొకవైపు రైతుమాడుతూన్నాడు. అందరివిషయాలు తప్పక పరీకించి సలహాలు తయారుచేస్తాను. ధాన్యం మీదగ్గరనుండి వారంరోజుల్లో కదిలేటట్టు చూస్తాను. దీనికి నేను హామీ ఇవ్వగలను" అని నమస్కరిస్తూ హర్షధ్వానులమధ్య కూర్చున్నారు. తరువాత ఆయనకు బ్రహ్మరథంపట్టి సాగనంపేరు. రావుగారు పదేపదే ఆయన చేతులు పట్టుకొని మాట్లాడేరు. మిల్లర్ల తరపున కవరులో నోట్లకట్టనుంచి సంతోషపూర్వకంగా ఆఫీసరుగారి కోటుజేబులో కుక్కేడు. ఆఫీసరుగారు చిరునవ్వుతో ఊరు విడిచేరు.

ఆరోజునుంచీ ఊరంతా మారబోయే పరిస్థితులు గురించి మాట్లాడుకోవడం మొదలుపెట్టేరు. అందరికీ చేతిలో డబ్బాడేరోజులొస్తున్నాయని సంతోషించేరు. రావుగారి భార్యకు నెక్లెసు కావాలని ఆయన్ని ఎన్నాళ్ళనుంచో అడుగుతూంది. ఆఫీసరుగారి ఉదంతం తెలిసినమీదట, డబ్బు కొద్దిరోజుల్లో ఎలాగూ చేతికి చిక్కుతుంది గనుక షరాబుగారి దగ్గర అరువుపెట్టి బంగారం కొని కంసాలికి బెత్తాయించమని వేపుకు తినడం మొదలుపెట్టింది రావుగారి భార్య. తప్పదని రావుగారు షరాబు చిట్టెయ్యదగ్గర అరువుపెట్టి పాతిక కాసు తీసుకొని కంసాలి సత్యంకు నెక్లెసు, మరొక గొలుసు బెత్తాయించేడు ధీమాగా. అంతా వారంరోజుల్లో చెల్లిస్తానని అన్నాడు.

షరాబు చిట్టెయ్యకు కొద్దిరోజులునుంచి బేరాలే లేవు. అలాంటప్పుడు రావులాంటివానికి అరువిచ్చి అసలు, బేరం వచ్చినందుకు సంతోషించేడు. చిట్టెయ్య భార్యతో చాలారోజులకు ఈ వేళ పెద్దబేరం దొరికిందని చెప్పేడు. భార్య తను కోరుతూన్న బెంగుళూరు చీర, జరీచీర కొనక తప్పదని మారాం చేసింది. చిట్టెయ్యకు మల్లయ్య కొట్టులో చీరలు అరువుకొనక తప్పింది కాదు. మల్లయ్య, చిట్టెయ్య స్నేహం కొద్దీ, డబ్బు తరువాత ఇద్దువుగాని మరో చీర పట్టుకెళ్ళమని అంటగట్టేడు, ఎలాగూ సరుకు చలామణి కావడమే కావాలని, మల్లయ్యకు బేరాలు వస్తు

న్నాయని తనకు చాలాకాలం నుండి కొరతగావున్న రామారావు వాచీకొట్టులో వెస్టుఎండ్ వాచే, రిష్టుకు అందమైంది తీసుకున్నాడు.

అమ్మకాలు లేకపోడంతో ప్రజల నాకర్షించాలని అప్పటికే ధరలు తగ్గించేరు వర్తకులు. డబ్బులేక బజారు మొఖం చూడని ప్రజలు కొత్తఆశలతో బజారుకు వస్తూపోతూన్నప్పుడు ధరలు కొత్తగాతగ్గేయని సంబరపడ్డారు. ఒకరు మరొకరితో విశేషంగా చెప్పుకోడం జరిగింది. ధరలు తగ్గేయని అందరూ బజారుకు రావాలని ఉత్సాహపడ్డారు. అందరూ కొద్దిరోజుల్లో డబ్బు చేతిలో పడుతుందని తప్పక వారి అవసరం కొద్దీ వస్తువులు కొనాలని ఏదోవిధంగా బజారుకు వస్తున్నారు. శివపురంఅంతా నూతన వస్తువులుకొనే ఉత్సాహంతో మొగ్గిపోయింది బేరాలులేక మొగాలు దిగాలువేసుకొని కూర్చున్న వర్తకు లంతా చాలా హడావుడిగ ఉన్నారు. అందరూ ఉత్సాహంగా బజారులో తిరుగుతూన్నారు. కొత్తవస్తువులు కొంటున్నారు. శివపురానికి మళ్ళీ శోభ వచ్చింది. ఇంత ఆకస్మిక మార్పుకు కారణం ఎవరికి తెలియదు. అంతా వింతగా ఉన్నది!

రావు ఆఫీసరుగారిమార్పులగురించి ఎదురుచూస్తున్నాడు. ప్రాక్ట్యాయమెంటుకోసం వచ్చే ఆఫీసర్లతో ధీమాగా మాట్లాడేవాడు. వారం అయింది. రెండో వారం దాటింది. మూడోవారం కూడా వెళ్ళుతూంది. రోజురోజుకు నిరాశ ఎక్కువయింది. ఆ వేళ బజారుకు వచ్చేడు. ఎడారిలా తయారైన బజారంతా ఇప్పుడు కోలాహలంతో కన్నుల పండువుగా ఉంది. అంతలో మిల్లు శరభయ్య ఈవేళ పేపర్లో కంట్రోళ్ళు ఎత్తేశారని పడిందండి అని సంతోషంగా పరుగెత్తుకువచ్చి చెప్పేడు. రావు అలాగే స్థంభంలాగు నిలబడి, కోలాహలం చూస్తూ "ఇదంతా ఆఫీసరు చేసిందే" అని అన్నాడు. శరభయ్య తల పంకించి సంతోషంగా పేపరు సర్దుకుంటూ రావుని విడిచి వెళ్ళిపోయేడు.

# * ఏది నిజం? *

రచన:
ఆలపర్తి వెంకటసుబ్బారావు

వస్తూ రామయ్యతాత "ఏరా మనుమడా బాగున్నావా?" అంటూ ఆదుర్దాగా ప్రవేశించాడు నే చదువుకుంటున్న గదిలోకి. "ఓ హొ హొ తాతగారా ఏమిటి! స్వర్గంనుంచి ఇదేనా రావటం? విశేషాలేమిటి? స్వర్గం ఎలావుంది? అక్కడగూడ మనలాగే నాగరికత అభివృద్ధి చెందిందా? వాళ్లకు మర్యాదన్నది తెలుసా? నీవు పోగానే అలసట తీరటానికై ఆర కప్పుకాఫీ అన్నా యిచ్చారా!" అంటూ గుక్క త్రిప్పుకోకుండా ప్రశ్నల వర్షం కురిపించాను. నా స్నేహితుడు నాసరయ్య నివ్వెఱపడి చూస్తున్నాడు ఇలా బ్రతికున్న మనిషిని నిలువున చంపేశావేమిటిరా అని. "పోరా ఎప్పుడూ చమత్కారమేనా?" అంటూ మా రామయ్య తాత గదినుండి బయటకు జారుకున్నాడు "ముసలాయనతో నట్రా పరిహాసం. అందులోనూ బ్రతికున్న మనిషిని చచ్చినవారిలో జమకట్టి మాట్లాడితే ఆయన మనస్సు చివుక్కుమనదట్రా" అన్నాడు నాసరయ్య. ఇక నేను మా తాతగారి విచిత్రచరిత్ర స్నేహితుడు నాసరయ్యకు చెప్పవలసివచ్చింది.

కాకులకలయిక కళ్ళారగాంచినచో, కొలదికాలంలోనే మనం మృత్యువు వాతబడటం తథ్యం అంటారు పెద్దలు. ఆ అనుమానమే పెనుభూతమై పీడించింది మా రామయ్యతాతను. ఇంతకు ఆయన పడకకుర్చీలో పడుకుండి ఎదురుగావున్న కొబ్బరిచెట్టుపైకి చూశాడు కాయలున్నాయా లేవా అని. కాయల సంగ తెలావున్నా, కాకుల కలయిక కళ్ళారగాంచాడు. శనిబట్టినచో ఆ పీడ వదలడానికై నువ్వులు దానంచేస్తారు. అలాగే మృత్యువువాతనుండి బయటపడాలంటె మా రామయ్యతాత తను బ్రతికుండగానే చనిపోయినట్లు పుకారు పుట్టించి బంధువులచేత కళ్ళనీళ్ళు పెట్టించాలి. అందుకొఱకై మా రామయ్యతాత ఏం జేశాడో తెలుసా! తను చనిపోయినట్లుగా కబురుచేశాడు మాయింటికి చాకలివానిచేత. "బాబుగారు అగస్మాత్తుగా గుండె ఆగి చనిపోయారండీ" అన్నాడు వాడు మా బామ్మతోటి. ఇంకేముంది ఆమె హిందూస్థాని ముఖారి మొదలుపెట్టింది. ఆ రాగం విన్న ఇరుగు పొరుగువారంతా వచ్చి ఆమెను ఓదార్చడం మొదలెట్టారు.

ఇదంతా నే గమనిస్తూనే వున్నా కుర్చీలో కూర్చొని. ఇంతలో యీ ఏడ్పులు మొత్తుకోళ్లకు నవ్వు వచ్చిందిగాబోలు చాకలివాడు ఒక్కసారి నవ్వాడు. ఏమిట్రా ఆలా నవ్వుతావ్ అని అడిగారంతా ఆదుర్దాగా. నేనూకుర్చీలో నుంచి లేచివచ్చా. "ఇదిగో చూడండి" అంటూ ఒకకాగితం నా చేతికిచ్చాడు.

అందులో తను కాకుల కలయిక చూచినట్లు, అది దుశ్శకునమని, నివారణార్థం ఇలా కబురు పంపినట్లు, ఇంతకు తను క్షేమంగానే వున్నట్లు తెలియబరచాడు మా రామయ్యతాత. అంతటితో అక్కడున్నవారంతా కడుపు చెక్కలయ్యేటట్లు నవ్వడం మొదలెట్టారు. అంతె ఏడిస్తే అలా ఏడుస్తారు. నవ్వితే యిలా నవ్వుతారు.

తరువాత మా తాతయ్యదగ్గరనుంచి చాలా వుత్తరాలు వచ్చాయి తను క్షేమంగా వున్నట్లు.

ఇంతకు దుశ్శకున నివారణార్థం పుకారు పుట్టించడం మూలంగా ముసలాయన మృత్యువును జయించాడంటుంది మా బామ్మ.

"మృత్యువు సమీపించెనా, కోటి వేల్పులయినా మరణము మాన్పజాలరు" అని చిన్నయసూరిగారు మిత్రభేదములో నొక్కి వక్కాణించారు... ఇంతకు ఏది నిజం?